# నవభూమి హైదరాబాద్

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in




# ఐక్యమత్యమే మా బలం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** "పడవకు రంధ్రం పడితే దాన్ని నడిపేవాడే కాదు.. ఆ పడవలో కూర్చున్న అందరూ మునుగుతారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వమూ బలంగా ఉంటుంది. అందరం కలిసికట్టుగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది" అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవరూ పార్టీ లైన్ దాటొద్దని, క్రమశిక్షణతో మెలగాలని.. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో హెచ్చరించారు. "రాజకీయాల్లో నమ్మకమే ప్రధానం. నమ్మకంతో పనిచేస్తేనే ప్రజలు విశ్వసిస్తారు. ఫలితమూ దక్కుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడూ నాయకుని ఆలోచనా విధానం గురించి తెలుసుకుని పనిచేయాలని.. రాహుల్‌గాంధీ ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకునే రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను తీసుకున్నామని రేవంత్ గుర్తుచేశారు. ఈ నిర్ణయాలతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇక మీదట తరచుగా కలుస్తూ ఉందామని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. అలాగే ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలపై క్యాబినెట్ అనుమతి లేకుండా ఎవరూ అడ్డగోలు ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు. అలాంటినిర్ణయాలను.. మంత్రివర్గం నిర్దేశించినవారు మాత్రమే ప్రకటించాలన్నారు. సమగ్ర కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మక నిర్ణయాలని.. దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ ప్రభుత్వం వాటిని చేపట్టిందని సీఎం ఈ భేటీలో పేర్కొన్నారు. నిధులకు కొరత ఉన్నా.. రైతు రుణమాఫీ అమలు, సన్న వడ్లకు బోనస్, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు, రూ.500కే వంట గ్యాస్, రైతు భరోసా తదితర పథకాలనూ అమలు చేస్తూ వస్తున్నామన్నారు. "ఏడాది పాలనలో మనం సాధించింది తక్కువేం కాదు. అయితే.. చేసింది ప్రజలకు చెప్పుకోలేక పోతున్నాం. చేసింది చెప్పుకోవడానికి మొహమాట పడాల్సిన అవసరం లేదు. దూకుడుగా ముందుకు వెళదాం" అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలతో పాటు ఏడాదిలో అమలు చేసిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇందుకోసం మండలాలస్థాయిలో అంబేడ్కర్ విగ్రహాల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీలు తీయాలని సూచించారు. కొత్త ఎమ్మెల్యేలు మొదటిసారి గెలవడం తేలికేనని, ప్రజలతో మమేకమైతేనే రెండోసారి గెలుస్తారని పేర్కొన్నారు.

కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలపై నెలాఖరులోగా రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కులగణన సర్వేపై సూర్యాపేటలో లక్షలాది మందితో.. ఎస్సీ వర్గీకరణపై గజ్వేల్ (లేదా) నర్సాపూర్‌లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సభలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన తీరు గురించి రాహుల్‌కు, ఖర్గేకు వివరించనున్నట్లు వెల్లడించారు. కాగా.. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేల్లో పలువురు.. తీన్మార్ మల్లన్న వ్యవహారశైలిని తప్పుబట్టారు. పార్టీ లైన్ దాటి మాట్లాడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇక.. రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నా వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు ఆవేదన వెలిబుచ్చారు. స్థానిక ఎన్నికల్లో బలహీన వర్గాలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన హర్షణీయమని.. దీనివల్ల ఆ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభిస్తుందని జీవన్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా సహా వివిధ కార్యక్రమాలకు, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు త్వరిత గతిన నిధులు విడుదల చేస్తామని పార్టీ ఎమ్మెల్యేలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో.. సర్కారు చేసిన పనులన్నింటినీ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. శాస్త్రీయంగా కులగణన సర్వే జరిగిన తీరు గురించి మంత్రి ఉత్తమ్ వివరించగా.. ఎస్సీ వర్గీకరణ జరిగిన తీరు గురించి మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల్లోనే దాని అమలుకు సంబంధించి శాసనసభలో ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. వర్గీకరణ అమల్లోకి వచ్చిన తర్వాతనే రిక్రూట్‌మెంట్లూ చేపడతామని చెప్పారని గుర్తుచేశారు.

స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, వాకాటి శ్రీహరి, దొంతి మాధవరెడ్డి మినహా ఈ సమావేశానికి అందరు ఎమ్మెల్యేలూ హాజరయ్యారు. రాని వారు వ్యక్తిగత కారణాలతోనే హాజరు కాలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు పదిమంది హాజరు కాలేదు. కులగణన సర్వేకు సంబంధించి ప్రభుత్వంపై విమర్శలు చేసిన తీన్మార్ మల్లన్న కూడా రాలేదు. కాగా.. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులూ వెళ్లారు. రాహుల్‌ను, ఖర్గేను కలిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ సభలకు రావాలని ఆహ్వానించనున్నారు.

మరో మూడు రోజుల్లో టీపీసీసీకి నూతన కార్యవర్గం ఏర్పాటు కానున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. కార్యవర్గం కూర్పునకు సంబంధించి.. గురువారంనాటి సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించే కార్యాచరణనూ సూచించామన్నారు.

# మాదాపూర్‌లో మళ్లీ డ్రగ్స్ పట్టివేత



**హైదరాబాద్, ఫిబ్రవరి 06:** మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్‌ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విధితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు. ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు అక్రమవలస దారులకు సంకెళ్లు.. స్పందించిన విదేశాంగ మంత్రి ఇంకో వైపు హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరుగా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంభిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు.

## ఎల్బీనగర్ ఘటనపై జీహెచ్‌ఎంసీ సీరియస్..

# అనుమతులు రద్దు




**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** నగరంలోని ఎల్బీనగర్ సెల్లార్ కుంగిన ఘటనపై జీహెచ్ఎసీ సీరియస్ అయ్యింది. భవన నిర్మాణ అనుమతులను బల్దియా రద్దు చేసింది. సెట్ బ్యాక్ లేకుండా అపార్ట్‌మెంట్‌ను నిర్మిస్తున్నారని.. బారికేడింగ్, రిటర్నింగ్ వాల్ లేకుండానే సెల్లార్ తవ్వకం జరిగిందని తేలింది. అసలు జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు జరిపారని.. ముగ్గురు మృతికి కారణమయ్యారంటూ బిల్డర్‌పై క్రిమినల్ కేసు పెట్టింది జీహెచ్ఎంసీ. జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా జీహెచ్ఎంసీ ఈ కేసు పెట్టింది. అలాగే బిల్డర్‌కు జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఎల్బీనగర్‌లోని సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కూలి ముగ్గురు కూలీలు మృతి చెందిన ఘటనలో ఓనర్ కుస్మా రమేష్‌పై 106(1) 125 బీఎన్ఎస్ సెక్షల కింద ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతులు రాము, వీరయ్య, వాసు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించగా.. గాయపడిన బిక్షపతి ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం శరీరంలో అక్కడక్కడ కొన్ని గాయలతో నిలకడగానే బిక్షపతి ఆరోగ్యం ఉన్నట్లు తెలుస్తోంది. పేదవారు కావడంతో కనీసం హాస్పిటల్ బిల్లు కూడా కట్టలేని పరిస్థితిలో బిక్షపతి కుటుంబం ఉంది.

## న్యూఢిల్లీలోని జాతీయ రక్షణ కళాశాల, రక్షణ మంత్రిత్వ శాఖ నుండి ప్రతినిధి బృందం పిలుపు







**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి–** రాజ్ భవన్ వద్ద తెలంగాణ గవర్నర్ జిష్ను దేవ్ వర్మను న్యూ ఢిల్లీలోని జాతీయ రక్షణ కళాశాల, రక్షణ మంత్రిత్వ శాఖ నుండి ప్రతినిధి బృందం పిలుపునిచ్చింది

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో నిర్మిస్తున్న ఆర్ సి సి పైప్ లైన్ నిర్మాణ పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం అని తెలిపారు. మౌలిక వసతుల కల్పన కు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## హైడ్రా పట్టుకున్నా భయం లేకుండా మిట్ట మధ్యాహ్నం మళ్ళీ పూడ్చివేత్తలు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి6:(నవభూమి ప్రతినిధి):** నిన్న సర్వే నెంబర్ 307 లో క్వారీ పుడ్చుడానికి వచ్చిన టిప్పర్లను హైడ్రా అధికారులు పట్టుకున్నట్లు వార్తలు వచ్చినప్పటికి ఎలాంటి భయం లేకుండా నేడు గాజులరామారం లోని



సర్వే నెంబర్ 307 లో మళ్ళీ నేడు ఎలాంటి భయం లేకుండా గతంలో కబ్జాలు అపి మళ్ళీ నేడు ఖాళీ గా ఉన్న గుంతలు టిప్పర్లతో పుడుచుతున్న దృశ్

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి భేటీ

- ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ తదితరులతో భేటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సహచర ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభలో సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి పార్లమెంట్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం గడ్కరీ, ధర్మేంద్రలతో భేటీ అయ్యారు.తెలంగాణలో ప్రధానమైన పలు రోడ్లను మరింత విస్తృత పర్చేందుకు, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.అలాగే, వారు మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యా శాఖ) మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు తెలంగాణకు ఐఐఎంను వెంటనే మంజూరు చేయాలని,పలు త్రిపుల్ ఐటీలు,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలలను నెలకొల్పాలని కోరారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి కేంద్ర మంత్రులు గడ్కరీ, ధర్మేంద్రలకు పుష్పగుచ్చాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారి వెంట పార్టీ ప్రముఖులు బాల్క సుమన్, డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, ఆంజనేయలు గౌడ్,వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు చెప్పిన అంశాలు,కోరిన పనుల పట్ల కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు.

# మేమెంతో మాకంటే వాటా

- బీసీల రాజ్యాధికారం కోసం మా పోరాటం
- కటకం నరసింహారావు మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** మన ఆలోచన పద్మశాలి ఆధ్వర్యంలో, ఫిబ్రవరి 01-02-2025 నుండి 09-02-2025 వరకు, జరిగే వివిధ కుల సంఘుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగాలి, ఈరోజు నాగోల్ లోని, మన ఆలోచన ప్రధానకార్యాలయలో, మన ఆలోచన వ్యవస్థాపకులు  కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన  పద్మశాలి బికులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో, సభా అధ్యక్షులు, తడక యాదగిరి నర్సింగరావు మాట్లాడుతూ బీసీలు అంతా ఏకమైతేనే రాజ్యాధికారం సాధించవచ్చని ఈ సందర్భంగా అన్నారు బీసీలకు దక్కాల్సిన పొలాలు అగ్రకులాలు అస్తగతం చేసుకుంటున్నాయి అని అన్నారు రాజ్యాధికారం రావాలంటే స్థానిక సంస్థలలో గ్రామస్థాయిలలో మున్సిపాలిటీలలో జనరల్ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించినప్పుడు బీసీలకు రాజ్యాధికారం సులువు అవుతుంది అని ఈ సందర్భంగా అన్నారు సబ్బండ కులాల ఐక్యతే బీసీల రాజ్యాధికారం అని అన్నారు 56% ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వని అగ్రకులాల ప్రధాన పార్టీలు రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెందక తప్పదని బీసీ వర్గాలు తెలియజేశాయి ఈ కార్యక్రమంలో నక్క కాశినాథ్  సిలివేరు కాశినాథ్ , దొంత ఆనందం , గాజుల శ్రీహరి , బాసబత్తిని రాజేశం , పెండం లక్ష్మణ్ , సీనియర్ అడ్వొకేట్ బూర శంకర్ , డాక్టర్ గుర్రం నర్సింహా నేత , తీరాందాస్ యాదగిరేంద్ర , ఏలే పురేందర్ , గుండేటి శ్రీధర్ , మాకా సత్యనారాయణ  వడ్డేపల్లి శ్రీధర్ గారు, వడ్డేపల్లి రామకృష్ణ , చెరుకు స్వామి  కోమటి సత్యనారాయణగారు, పుట్ట పాండురంగయ్య , చిక్క చందు గారు, కటకం సుభాష్ , శేఖర్ (ప్రజాశక్తి) బాలెన్ నరసింహ, ప్రేమ్ సాగర్ , బిక్క శ్రీనివాస్ , మరియు పద్మశాలి కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు పాల్గొనడం జరిగింది.
లిపద్మశాలి (నేత), కులస్తుల సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాననన్నారు.

# అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం

**నాగారం,ఫిబ్రవరి6,(నవభూమి న్యూస్):** అక్రమ కట్టడాలపై నాగారం మున్సిపల్ అధికారుల ఉక్కు పాదం మోపారు. గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై గత పది రోజులుగా వస్తున్న వార్త కథనాలకు స్పందించిన కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారిణి మాట్లాడుతూ నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాల గుర్తించి, కమిషనర్ ఆదేశాలతో నాగారం టి పి ఎస్  శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను కూలగొట్టడం జరిగింది. ఇందులోని భాగంగా నాగారం మెయిన్ రోడ్డున గల బాలాజీ స్వీట్ హౌస్ పైన నిర్మించిన 2 అండ్ 3వ అంతస్తులను,రాంపల్లి లోని రిక్విల్ ఫోర్డ్ స్కూల్ కమాన్ మెయిన్ రోడ్డు వద్ద గల సెల్లార్ ప్లస్ మొదటి అంతస్థులను,రాంపల్లిలోని లక్ష్మి నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రేకుల షెడ్డును,రాంపల్లిలోని శ్రీనగర్ లోని షెడ్డును నేలమట్టం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాణదారులు, రెసిడెన్సియల్ నిర్మాణములకు టి జి బి పాస్ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని, కమర్షియల్ నిర్మాణాలకు హెచ్ ఎం డి ఎ నుండి అనుమతులు పొంది నిబంధనల ప్రకారమే నిర్మాణములు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినచో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,







చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని స్థానిక కమిషనర్ హెచ్చరించారు

# ఎంసీహెచ్ఆర్డిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం





**హైదరాబాద్, ఫిబ్రవరి6, నవభూమి ప్రతినిధి-** ఎంసీహెచ్ఆర్డిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ల సమావేశం .హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

# బిసీలకు కుల గణన అన్యాయం: ప్రొఫెసర్ సింహాద్రి



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి-** బిసీలకు కుల గణన స్థానిక సంస్థల్లో బిసీలకు రిజర్వేషన్లు ప్రభుత్వ ప్రకటనలు అస్పష్టత తెలియజేశారని ప్రొఫెసర్ కె మురళి మనోహర్ విమర్శించారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల ఆయన మాట్లాడుతూ కుల గణన బిసీలకు అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు ఓబీసీలకు అన్యాయం చేశారని ఆయన అన్నారు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ బీసీల ఓట్లు లబ్ధి పొందడానికే తూతూ మంత్రంగా కులగనన చేపట్టారని ఆయన విమర్శించారు ప్రొఫెసర్ రాధాకృష్ణ మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు ఈ సమావేశంలో ప్రొఫెసర్ విశ్వరావు ప్రొఫెసర్ నాగేంద్రబాబు ప్రొఫెసర్ సుదర్శన్ రావు ప్రొఫెసర్ తీర్మాలి డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్ ప్రొఫెసర్ నరేంద్రబాబు శ్రీనివాస్, అడ్వకేట్ స్వప్న యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు బీసీలకు న్యాయం జరగాలంటే కులగన గణన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు

# ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి-** ఎస్సీ వర్గీకరణ చేసినరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య చెప్పారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 30 ఏళ్లుగా మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడం జరిగిందని ఉద్యమాల ఫలితం మూలంగా ఎస్సీ వర్గీకరణ చేయడం సామాజిక న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కట్టుబడి న్యాయం చేయాలని ఆయన కోరారు ఎస్సీ 59 ఉపకులాలకు సమన్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ కోరారని ఆయన పోరాటాన్ని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గర్ల అమలు చేసే మొదటి రాష్ట్రం గానే అవుతుందని ఆయన చెప్పారు జస్టిస్ ఆమీమ్ అక్త ర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి న్యాయం చేశారని ఆయన ముఖ్యమంత్రిని కొనియాడారు ఎస్సీలను ఏ బీసీలుగా వర్గీకరించి ఎస్సీ 59 కులాలకు ముఖ్యమంత్రి న్యాయం చేశారని ఆయన అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్, డాక్టర్ మేడి రమణ, ఎమ్మార్పీఎస్ నేత మోహన్, మంచాల యాదగిరి, చింతల బాబు, బుట్ట దాసరావు మహిళా అధ్యక్షురాలు బొల్లం జ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు



# కర్మాన్ ఘాట్లో యోగ శిక్షణ తరగతులు ప్రారంభం



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి-** కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ పక్కన ఉన్నటువంటి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం 9వ తారీకు నుండి ఎస్. ఎస్. ఏ. వై. యోగశిక్షణ తరగతులు ప్రారంభమవుతున్నాయి. ఈ యోగ శిక్షణా తరగతుల యొక్క బ్రోచర్ను ప్రముఖ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హర్ష విద్యాతపస్వి అయినటువంటి బ్రహ్మశ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మ చేతుల మీదుగా సువర్ణ భారతి గోశాల యందు ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ విద్యను శాస్త్ర పరంగా నేర్చుకొని సాధన చేసినట్లయితే మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా జీవించడానికి అవకాశం ఉంది అన్నారు. ప్రస్తుత కాలంలో రకరకాల అనారోగ్యాలు వెంబడిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు తమ నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ యోగ శిక్షణా తరగతులు ఆదివారం నుండి ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు సాయంత్రం 6:30 నుండి 8 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణలో వ్యాయామాలు. ప్రాణాయామాలు. సూర్య నమస్కారాలు. ధ్యానం. పైడా లాజిన్ నేర్పించబడును. శరీరంలో మనసులో మార్పు తీసుకొచ్చేటువంటి అమృత ఆహారం మునగాకు సోపు మిరియాల కషాయం అందజేస్తూ శిక్షణ నిర్వహించబడుతుంది అని ప్రముఖ యోగా గురువు స్వధర్మయోగి యోగ రత్న అవార్డు గ్రహీత శ్రీ యోగేశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మ, రమేష్ గుప్తా , శ్రీ కడారి చంద్రశేఖర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి ,పొనగాని ఉపేందర్,దయ దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ యోగ శిక్షణ లో పాల్గొనదల్చినవారు.9603256572 నెంబర్ను సంప్రదించవలెనని కోరారు

## నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా

# ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ విజేత ఎవరు?

- **ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!**




**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి-** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో! ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్స్ వంటి క్లిష్టమైన రౌండ్లను ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు. ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ ఆరుగురు సరిగమప 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్ట్లో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హెూరాహెూరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే!

# ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **మంచాల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం**






**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6 (నవభూమి ప్రతినిధి):** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. మంచాల మండల కేంద్రంలోని దండేటికారి ఫంక్షన్ హాల్ లో మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట భస్మాసుర హస్తం అయిందన్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో ప్రజలెవరూ సంతోషంగా లేరని, కాంగ్రెస్ గత పాలనలో మాదిరిగా మళ్లీ కరెంటు కోతలు, మంచినీటి సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదామని, హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందామని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జి క్యామా మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, నాయకులు మంకు ఇందిర, బహదూర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవ భూమి ప్రతినిధి-** బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి ఏకసభ్య కమిషన్ డాక్టర్ శమీ అత్తర్ వారి బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మూడు విభాగాలుగా ఏబిసి వర్గాలను విభజించింది15సంచల జాతులు చేర్చి 1శాతం రిజర్వేషన్ కల్పించారు ఎస్సీలకు 9 శాతం మాలల4 శాతం రిజర్వేషన్ కల్పించారు మాల ఉప కులాలకు 1 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోస్టల్ పరిశురాం కార్యదర్శి అన్న రాశి గిర్ని వెంకటి కోశాధికారి డొక్కా రాజేష్ జాయింట్ సెక్రెటరీ పత్తి భాష శివ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పుష్పం రూపకర్ బిహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షులు కోడి గంటి నరసింహ బి బి జె హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కడమంచి దేవుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు త్వరలోనే ముఖ్యమంత్రి కలిసి అభినందన సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు

# దేవాదాయశాఖ అధీనంలోకి సూరారం కట్టమైసమ్మ ఆలయం





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి6:(నవభూమి ప్రతినిధి):** సూరారం కట్టమైసమ్మ ఆలయంను దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శేఖర్ ప్రవీణ్ కూమార్, ఇన్స్పెక్టర్,దేవాశాఖ సిబ్బంది కలిసి,ఆలయాన్ని దేవాలయం ధర్మాదాయ శాఖ అధీనంలోకి తీసుకొన్నారు. ఆలయంలోని దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి కుండీలను సీల్ చేశారు.కట్టమైసమ్మ ఇఓగా జై కృష్ణా మతాచార్యులను నియమించారు.కట్టమైసమ్మ ఆలయ కమిటి రెండు వర్గాల చీలడంతోనే పాటు,రెండు కిలోమీటర్ల సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడంతో ఆలయం దేవాదాయశాఖ అధీనంలోకి వేల్లింది.ఇది ఇలా ఉండగా ఈ నేల 8,నుంచి మూడు రోజుల పాటు,జాతర జరునుంది

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- చందానగర్ సర్కిల్ అధికారులతో సమీక్ష





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 6:** పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ సర్కిల్-21 పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి పనుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పెండింగులో ఉన్న రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్కుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని, పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల కలగకుండా చూడాలని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో చందానగర్ సర్కిల్ ఈఈ కెవిఎస్ఎన్ రాజు, డీఈలు దుర్గాప్రసాద్, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్, సంతోష్, హాజరయ్యారు. నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్పల్లి, ఫిబ్రవరి 06, (నవభూమి ప్రతినిధి) :** అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేశ్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే రాం నరేష్ నగర్ కాలనీ లో పర్యటిస్తానన్నారు. రాం నరేష్ నగర్ కాలనీ లో నెలకొన్న. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, రాంనరేశ్ నగర్ కాలనీ వాసులు చాట్ల రవి, చెట్టి సత్యనారాయణ, నక్క సురేష్, చంద్రయ్య, నాగార్జున రెడ్డి, నారాయణ,బ్రహ్మయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక నుంచి నాగారం వరకు

# మెట్రో రైలు కోసం లక్ష్య సంతకాల సేకరణ

- తార్నాక నుంచి నాగారం వరకు మెట్రో రైలు కోసం లక్ష్య సంతకాలతో సిఎం రేవంత్ రెడ్డికి విన్నపాలు
- నాగారం టిజెఎస్ పార్టీ నాగారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి



**నాగారం,ఫిబ్రవరి6,(నవభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనీ హైదరాబాద్ చుట్టూ పక్కల మెట్రో రైల్ సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు మెట్రో రైలును విస్తరించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాల కోసం ముందు చూపుతో తెలంగాణా జనసమితి పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండ రాంరెడ్డి ఆదేశంతో తెలంగాణ రాష్ట్ర జన సమితి పార్టీ ఆధవర్యంలో ప్రజల సౌక్యార్థం కోసం సాఫ్ట్వేర్ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగాలకు ఇబ్బందులకు గురి కాకుండా నాగారం మున్సిపల్ ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో తీసుకుని తార్నాక నుండి ఈసిఐఎల్ నుండి నాగారం మున్సిపల్, ఘట్కేసర్ వరకు మెట్రో లైన్ పొడిగించి స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి మెట్రో సౌకర్యం కల్లి చేయాల్సిందిగా కోరుతూ స్వచ్ఛందంగా లక్ష మంది ప్రజల సంతకాల సేకరణతో సీఎం రేవంత్ రెడ్డిని త్వరలో కలసి చిరకాల వాంఛ ఈ సిఐఎల్ నుంచి నాగారం,ఘట్కేసర్ వరకు మెట్రో రైల్ లైన్ ను పొడిగించాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో టి జె ఎస్ పార్టీ స్టేటే కార్య దర్శి లక్ష్మారెడ్డి,జిల్లా అధ్యక్షుడు అంజనేయులు, జిల్లా కార్యదర్శి దయాకర్, టి జె ఎస్ పార్టీ గీతాంజలి, టి జె ఎస్ నాగారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, టి జె ఎస్ సెక్రటరీ స్వాతి రెడ్డి,దేవి,జితేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు యుద్ధప్రాతిపదికన నాగారం మున్సిపల్ టి జె ఎస్ పార్టీ తరపున లక్ష మంది సంతకాల సేకరణతో సీఎం రేవంత్ రెడ్డిని త్వరలో కలసి మేమోరండం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని టి జె ఎస్ పార్టీ నాగారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ముగ్గురు పేదల ప్రాణాలు బలిగొన్న సెల్లార్

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిశీలన



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మన్సూరాబాద్ డివిజన్ చంద్రపురి కాలనీలో సెల్లార్ త్రవ్వకాలలో కూలిన గొడవలను నిన్న జరిగిన సంఘటనలో ఖమ్మం జిల్లాకు చెందిన కూలి పని చేసుకోవడానికి వచ్చిన వారు సెల్లార్లో పనిచేస్తుండగా హఠాత్తుగా సెల్లార్ పక్కనే ఉన్న గోడ మరియు బేస్మెంట్ గ్రైనేట్ రాళ్లు అక్కడ పని చేస్తున్న వారిపై పడడంతో అక్కడికక్కడే ముగ్గురి ప్రాణాలు కూలిపోవడం చాలా బాధాకరం అని ఈ రోజైనా వారికి న్యాయం జరుగుతుందేమో అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అక్కడికి వెళ్లడం జరిగింది. కానీ ఇంతవరకు సెల్లార్కు సంబంధిత బిల్డర్లు కాని త్రవ్వకాలకు సంబంధించిన వ్యక్తులు ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. సెల్లార్ త్రవ్వకాల వల్ల పేద ప్రజల ప్రాణాలు బలిగొన్నదని తగిన జాగ్రత్తలు తీసుకొని బిల్డర్లు తమ నిర్మాణాలను చేపట్టాలని. అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు కూడా ఇలాంటి సెల్లార్లపై అనుక్షణం తగిన జాగ్రత్తలు సూచనలు చేపట్టి సరైన అనుమతులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ సభ్యులు వెంకటరెడ్డి,సోమిరెడ్డి,బాపిరెడ్డి రాజ్కుర్ రెడ్డి మరయు బీజేపీ డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి,రమేష్ చారి, పాతూరి శ్రీధర్ గౌడు పారంద సాయి.తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఎస్సీలకు వర్గీకరణ చేసి మాదిగ వర్గాలకు న్యాయం చేశారు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నేత,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సతీష్ మాదిగ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఎస్సీలకు వర్గీకరణ చేసి మాదిగ వర్గాలకు న్యాయం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నేత,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సతీష్ మాదిగ చెప్పారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ వర్గాలకు న్యాయం చేశారని 9 శాతం వర్గీకరణ మాదిగలకు వర్తిస్తుందని 32 లక్షలు జనాభా ఉన్న మాదిగలకు9 శాతం రిజర్వేషన్ కల్పించారని ఆయన తెలిపారు లు 15 లక్షలు జనాభా ఉంటే 4 శాతం రిజర్వేషన్ కల్పించారని ఆయన తెలిపారు 1 శాతం బేడ బుడగ జంగాలకు రిజర్వేషన్ కల్పించారని ఆయన చెప్పారు మందకృష్ణ మాదిగ మాదిగ లను మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన చెప్పారు మాలలు సహకరించడం వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఆయన తెలిపారు. మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీ నమ్మి కాంగ్రెస్పై కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం మంచి సంస్కృతి కాదని ఆయన చెప్పారు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక నేత మేరీ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పోరాటాల వల్ల ప్రభుత్వంలో చలనం వచ్చి వర్గీకరణ చేయడానికి సాధ్యమైందని చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషిని ఆమె కొనియాడారు ఏసియుపకులాల పోరాట సమితి బి జే హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్ మహనీయుల ఉత్సవాల కమిటీ కన్వీనర్ గూటి గంటి నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామని అన్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ మాలల పోరాటాలు తెలుసుకొని మాదిగ ఉండగా నిలబడి ఎస్సీ వర్గీకరణ చేశారని ఆయన తెలిపారు బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె సదాశివుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు ఈ సమావేశంలో సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు

## క్షయ, కుష్టు వ్యాధులను నిర్మూలిద్దాం

**టేకులపల్లి ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి :** బొమ్మనపల్లి, జి కొత్త తండా పంచాయతీల్లోని మంగ్యా తండాలో క్షయ, కుష్టు వ్యాధులపై స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం అవగాహన కల్పించడంతోపాటు స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ కొరకు నమూనాలను సేకరించారు

# అన్ని వర్గాలకు అందుబాటులో కేంద్ర బడ్జెట్

- అనురాధ బీబీనగర్ ఓబీసీ మోర్చా రంగారెడ్డి
- జిల్లా అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** కేంద్ర బడ్జెట్ 2025-2026 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు, ఇది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దర్శనీకత, స్వావలంబన, వృద్ధి శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రూట్ మ్యాప్ అని అనురాధ బీబీనగర్ తెలియజేశారు పేద మధ్య తరగతి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుగాను గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రివర్యులు నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు, సాధికారత, కల్పించడం నుంచి స్టార్ట్ ప్ లకు ప్రోత్సహించడం వరకు మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడుదారులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని , వారి కలను ఆకారం చేసే దిశగా రూపొందించబడిందని, బడ్జెట్ లోనే కాకుండా బడ్జెట్ బయట కూడా సంక్షేమానికి పెద్దపీట వేయడం, పదేళ్ళుగా అనేక కొత్త పథకాలను తీసుకొచ్చి నిధులు కేటాయింపులను పెంచుతూ , సామాన్య ప్రజల జీవన ప్రమాణలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, 2047 నాటికి దేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు తెలపడం జరిగింది.

# క్యాన్సర్ నివారణను మెరుగుపరిచేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు

- ప్రొఫెసర్ డా. శ్రీధర్ నిమ్మగడ్డ
- క్యాన్సర్ చికిత్స రంగంలో కొత్త పరిశోధనలు కొనసాగుతున్నాయి
- శస్త్ర చికిత్స, రసాయన చికిత్స తర్వాత కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో దాచుకుని ఉంటాయి
- చికిత్స అనంతరం సంవత్సరాల తరబడి నిద్రావస్థలో ఉండి, తర్వాత తిరిగి క్యాన్సర్ కణాలు పెరుగుతాయి





**కూకట్పల్లి, ఫిబ్రవరి 06, (నవభూమి ప్రతినిధి) :** క్యాన్సర్ నివారణను మెరుగుపరిచేందుకు శాస్త్రవేత్తలు అధునాతన వైద్య పద్ధతులను అభివృద్ధి పరుస్తున్నారని జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్లోని రేడియాలజీ అండ్ రేడియోలాజికల్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ డా. శ్రీధర్ నిమ్మగడ్డ అన్నారు. గురువారం బయోటెక్నాలజీ విభాగంలోని సెమినార్ హాల్లో పీజీ, యూజీ విద్యార్థుల కోసం ఇమేజింగ్ ఫర్ డ్రగ్ డెవలప్మెంట్ అనే అంశంపై నిర్వమించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇమేజింగ్ టెక్నాలజీ ఆధారంగా మందుల అభివృద్ధి, క్యాన్సర్ చికిత్స, వ్యక్తిగత వైద్యం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సలో నూతన పరిజ్ఞానం, ఇమేజింగ్, థెరానోస్టిక్స్, ఆహారపు ప్రభావం, క్యాన్సర్ చికిత్స రంగంలో కొత్త పరిశోధనలు, ఇమేజింగ్ టెక్నాలజీ, థెరానోస్టిక్స్, మైక్రోబయోమ్ అధ్యయనాలతో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. క్యాన్సర్ చికిత్సలో ప్రధాన సమస్యలలో డార్మెన్సీ (సమయం పాటు నిద్రావస్థలో ఉండడం) రికరెన్స్ (తిరిగి మళ్ళీ క్యాన్సర్ ఉద్భవించడం) జరుగుతుందన్నారు. శస్త్ర చికిత్స, రసాయన చికిత్స తర్వాత కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో దాచుకుని, సంవత్సరాల తరబడి నిద్రావస్థలో ఉండి, తర్వాత తిరిగి పెరుగుతాయన్నారు. అదనంగా, ఆధునిక క్యాన్సర్ చికిత్సలు, ముఖ్యంగా ఇమ్యూన్ చెక్పాయింట్ ఇన్హిబిటర్స్, అత్యంత ఖరీదైనవి. ఒక్క రోగికి సంవత్సరానికి రూ.1.2 కోట్లు (150,000%-%200,000 డాలర్లు) వరకు ఖర్చవుతోందన్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనడానికి, శాస్త్రవేత్తలు పాజిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ, ఇమేజింగ్ను ఉపయోగిస్తున్నారన్నారు. ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలను నిజ సమయంలో గుర్తించడానికి సహాయ పడుతుందన్నారు. పీఈటి స్కానింగ్ ద్వారా క్యాన్సర్ కణాలు అధికంగా గ్లూకోస్ను ఎలా గ్రహిస్తున్నాయో తెలుసుకోవచ్చని, ఫ్లోరోడీయోక్సీగ్లూకోస్ అనే రేడియో ఆక్టివ్ గ్లూకోస్ అనాలాగ్ను ఉపయోగించి, క్యాన్సర్ కణాల ఉనికిని సులభంగా గుర్తించవచ్చన్నారు. థెరానోస్టిక్స్ (డయాగ్నోస్టిక్స్, థెరపీ కలయిక) అనే వైద్య రంగం కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేస్తోందన్నారు. శాస్త్రవేత్తలు ఆక్టినియం-225 అనే శక్తివంతమైన రేడియో న్యూక్లైడ్ను ఉపయోగించి, క్యాన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని, ఆరోగ్యకరమైన కణాలకు హాని కలిగించకుండా వాటిని నాశనం చేయగల సామర్థ్యాన్ని పెంచుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన అధ్యయనాలు ప్రకారము, ఆహారం, గట్ మైక్రోబయోమ్ క్యాన్సర్ చికిత్స ఫలితాలపై ముఖ్యమైన ప్రభావం చూపిస్తాయని నిరూపించాయన్నారు. అధిక ఫైబర్ ఉన్న శాకాహారం రోగనిరోధక వ్యవస్థను బలపరిచే విధంగా పనిచేస్తుందన్నారు. ఇమ్యూన్ చెక్పాయింట్ ఇన్హిబిటర్ వంటి చికిత్సలకు మెరుగైన ప్రతిస్పందనను అందిస్తుందన్నారు. అధిక ప్రాసెస్డ్ మాంసాహారం గట్ మైక్రోబయోమ్పై ప్రతికూల ప్రభావం చూపించడంతో క్యాన్సర్ చికిత్స సామర్థ్యాన్ని తగ్గించవచ్చన్నారు. ఈ అభివృద్ధులతో, శాస్త్రవేత్తలు రసాయన శాస్త్రం, రేడియో రసాయన శాస్త్రం, ఫార్మకోలాజీ, ఇమేజింగ్ రంగాలను కలిపి క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా, అందుబాటులోకి తేనడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపల్ డా. జి.వి. నరసింహ రెడ్డి, విభాగ అధిపతి డాక్టర్ అర్చనగిరి, డా సైదా నాయక్, ప్రొఫెసర్ ఎ. రజనీ, ప్రొఫెసర్ ఎన్.వి. రమణ, డైరెక్టర్, ఇతర విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఈవెంట్లలో పతకాల పంట

- అనతి కాలంలోనే తొమ్మిది మెడల్స్
- రికార్డు సృష్టించిన అన్నవరపు సుమలత




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 6:** నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో అన్నవరపు సుమలత మూడు పతకాలు సాధించింది. తక్కువ సమయంలోనే మూడు మీట్స్ లలో పాల్గొని మొత్తం తొమ్మిది మెడల్స్ సాధించి రికార్డు సృష్టించింది. జనవరి 31 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కేరళలోని త్రిసూర్ లో జరిగిన "నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్" 30 ప్లస్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరపున పీజేఆర్ స్టేడియం నుండి సుమలత పోటీల్లో పాల్గొన్నది. షాట్ పుట్ లో సిల్వర్ మెడల్, జావలిన్ త్రోలో మరో సిల్వర్ మెడల్, డిస్క్ త్రోలో మూడో సిల్వర్ మెడల్ సాధించి తనకు తిరుగులేదని నిరూపించుకుంది. జనవరి 4, 5 తేదీలలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన "మాస్టర్స్ స్టేట్ మీట్"లో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించింది. జనవరి 10 నుండి 12వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో జరిగిన "సౌత్ ఏషియా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ మీట్"లో మూడు కాంస్య పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఒక గృహిణి అయిన అన్నవరపు సుమలతకు కుటుంబం తరపున అన్నవరపు లక్ష్మి రెడ్డి సహకారం, మరోవైపు భర్త ప్రోత్సాహం, చందానగర్ పీజేఆర్ స్టేడియం అథ్లెటిక్స్ గ్రూప్ మేనేజిమెంట్ శిక్షణతో ఎ.సుమలత ఈ ఘనత సాధించింది. తనకు సహకారం అందించిన అన్నవరపు లక్ష్మి రెడ్డి, భర్త, పీజేఆర్ స్టేడియం అథ్లెటిక్ గ్రూప్ కోచ్ లకు అన్నవరపు సుమలత ధన్యవాదాలు తెలిపింది.

## మండలస్థాయి క్రీడలలో పాల్గొన్న కవి,రచయిత అందెశ్రీ





**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి6:(నవభూమి ప్రతినిధి):** మున్సిపల్ గ్రౌండ్ లోటిఆర్ఎస్ తెలంగాణ రికగ్నైసేడ్ స్కూల్ మేనేజ్మెంట్స్ శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో మండల్ లెవెల్ స్పోర్ట్స్ గేమ్స్ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ కవి రచయిత తెలంగాణ జాతీయగీతం రచయిత అందెశ్రీతో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి రామాచారి, వీరభద్రాచారి రాళ్లబండ.

## సిద్ది వినాయక్ నగర్ పార్కు స్థలంలో జిహెచ్ఎంసి అధికారులు అక్రమణను కూల్చివేత

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి6:(నవభూమి ప్రతినిధి):** గాజులరామరం సర్కిల్ పరిధిలోని సూరారం డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక్ నగర్ లో సర్వే నెంబర్ 105లో ఆక్రమణలకు గురైనా పార్కులంలో వెలిసిన అక్రమణలను గురువారం జిహెచ్ఎంసి అధికారుల ఆద్వర్యంలో సిబ్బంది జేసిబితో కూల్చివేశారు. కోర్టు తీర్పు తోనే జిహెచ్ఎంసి సి కబ్జాకు గురైనా స్థలంలో అక్రమణలను ఏట్టికేలకు కూల్చివేతలు ప్రారంభించారు. జిహెచ్ఎంసి అధికారులు పూర్తి స్థాయిలో అక్థమణలను తొలగించి అభివృద్ధి చేయనున్నారు. పార్కు కబ్జా విషయంలో అధికారపార్టీ నాయకులు జిహెచ్ఎంసి అధికారులపై వత్తిడి చేసినట్టు సిద్ధి వినాయక నగర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ప్రభుత్వానికి చెందిన పార్కు స్థలం వెలిసిన అక్రమణలను తోలగించి అభివృద్ధి చేయాలని కార్పొరేటర్లు అధికారులను కోరారు







## జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యెర్రా కామేష్ నియామకం

■ నియామక పత్రం అందజేసిన పార్టీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్



**హైదరాబాద్ 06, ఫిబ్రవరి (నవభూమి):** జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది,సీనియర్ రాజకీయ నాయకులు యెర్రా కామేష్ ను నియమిస్తూ జైభీమ్ రావు భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ జేబీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక నూతన రాజకీయ శకానికి నాంది పాలకనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరి చేయడానికి దానిపై ఉద్యమాలు చేపడతామని,ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ..ప్రజా ధనాన్ని దోచుకు తింటున్న అధికారులపై,వారికి అన్ని విధాల సహకరిస్తున్న అధికార పార్టీ



రాజకీయ నాయకులపై చట్ట ప్రకారం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అదేవిదంగా జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా జేబీపీ పార్టీ కృషి చేస్తుందని,తను ఏరోజు అధికారం కోసం వెంపర్లాడలేదని 20 సంవత్సరాలకు పైగా రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడుతామని ప్రజలను చైతన్యవంతులను చేస్తామని తెలిపారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ దేశ అభివృద్ధికి శాపం

■ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**చర్ల ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక విధానాలు వేగంగా అమలకు ఉతమిస్తూ బడ్జెట్ రూపకల్పన జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు దేశ ప్రజలకు వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్న విధానాలు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ 26 కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టిందని వాటిని తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయకరంగానికి సంబంధించిన నల్ల చట్టాన్ని రద్దు చేయాలని రైతులకు సంబంధించి భారతదేశం కార్మిక వర్గాని కార్మికుల శక్తిని కారుచౌకగా పెట్టుబడుదారులు దోసి పెట్టి కార్మికులను కట్టు బానిసలుగా నిలబెట్టేందుకు రూపొందించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు ఎటువంటి బడ్జెట్ విభజన హామీలో భాగంగా ఎటువంటి బడ్జెట్ కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం బిజెపి నిర్లక్ష్యానికి నిదర్శనమని కార్పొరేట్ ప్రైవేటీకరణ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని దెబ్బతీస్తున్నదని ఖనిజ సంపదను కార్పొరేటర్లకు కట్టబెడుతూ దేశ సంపదను ఒక వర్గానికి పెంచి పోషిస్తున్నదని ఇది దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే కుట్రని పార్లమెంట్ ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వేలో బట్టబయలు అయిందని అడ్వైజర్ ఉండే వ్యక్తి



రూపొందించిన రిపోర్టు సైతం పరిగణలోకి తీసుకోకపోవడం విడ్డూరంగా ఉన్నదని సరుకు ధరలు ధరలు పెంచడం వలన కొనుగోలు శక్తి భారం తగ్గిందని ఉద్యోగ ఉపాధి కల్పన కార్మికుల సంక్షేమం లేకపోవడం కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేక చట్టాన్ని తీసుకొస్తూ భీమా రంగంలో ఎఫ్ఐడీలను పెంచడం జాతీయ బీమా సంస్థను బలహీనపరచడమేనని తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ రైల్వే బడ్జెట్ కేటాయించలేదని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోంది నారాయణ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ నాయకులు కారం నరేష్ వరదల వరలక్ష్మి సిఐటియు నాయకులు పామర్ బాలాజీ ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు పొడుపుకంటి సమ్మక్క తాటి నాగమణి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బందెల చంటి షారోను తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలని ధర్నా

■ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణకి వినతి

■ సిఐటియు నాయకులు ఎంబి నర్సారెడ్డి

**భద్రాచలం జనవరి 6 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు గత ఐదు నెలలుగా ఇవ్వకుండా వాళ్ల కడుపులు మాడుస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చర్యలను నిరసిస్తూ ఏరియా హాస్పిటల్ ముందు శానిటేషన్ ,పేషంట్ కేర్ ,సెక్యూరిటీ సిబ్బంది ముకుమ్మడిగా హాస్పటల్ గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకలు.ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకపోవడం వలన వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారి అప్పులు కూడా దొరకక ఇంటిలో ఉన్న వస్తువులను తనకా పెట్టుకుని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఇంటి అద్దెకట్టలేక పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక నిత్యవసర వస్తువులు ఇచ్చే కిరాణాల్లో ఇవ్వకపోవడం వలన ఏమి చేయాలో పాలు పోని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గత ప్రభుత్వం లో కూడా ఇదే విధానం కొనసాగినప్పటికీ ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం మార్పు లేకపోవడం వలన వారి జీవితాల అ గమ్య గోచరంగా



మారినాయని విమర్శించారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు కరెక్ట్ గా ప్రతినెలా లక్షల లక్షలు జీతాలు పొందుతూ కార్మికుల సమస్యలు మాత్రం అసెంబ్లీలో చర్చించే తీరిక కూడా లేకపోవడ చాలా దుర్మార్గమని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ మేము బ్రహ్మాండంగా ఆసుపత్రులకు నిధులు కేటాయిస్తున్నామని డాంబిగాలు పలుకుతున్నది తప్ప ఆచరణలో శూన్యమని ఆరోపించారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలకు కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు







**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి6: (నవభూమి ప్రతినిధి):** పనియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను మరియు తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు

## ఖోఖో ఆటలో ప్రథమ బహుమతి పొందిన వివేకానంద విద్యా మందిర్ స్కూల్

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి6: (నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గం పరిధి కుత్బుల్లాపూర్ మండలంలోని మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు ఖో ఖో ఆటలో విజయ దంకా మోగించారు. సుమారు 80 పాఠశాలలు పాల్గొనగా పొటా పోటీగా ఆడి ప్రథమ స్థానం బహుమతిని పొందారు. అంతేకాకుండా 200 రన్స్‌లో సంజన మొదటి స్థానాన్ని 400 రిలే లో రెండవ స్థానాన్ని వ్యాసరచన వకృత్వ మరియు చిత్రలేఖనం పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల బహుమతులు జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, పెట్ బషీరాబాద్ సిఐ విజయవర్ధన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానో పాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు క్రీడలు మానసికోల్లాసాని కలిగిస్తాయని అన్నారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ యం.సునీత, వైస్ ప్రిన్సిపల్ లత పిఇటి తిరుపతి రాథోడ్ ఉపాధ్యాయులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు






# బీఆర్ఎస్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు భరత్ సింహా రెడ్డి









**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి6: (నవభూమి ప్రతినిధి):** యోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ చౌరస్తా మున్సిపల్ గ్రౌండ్ వద్ద లితెలంగాణ రికగనైస్డ్ స్కూల్ మానేజ్మెంట్సొసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లీటరల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఎం ఇఓజెమిని కుమారి,టిఆ రైట్ ఎస్ మా జిల్లా అధ్యక్షులు నాగరాజు,జనరల్ సెక్రటరీ పరశురాం,మండల అధ్యక్షులు శ్రీనివాస్ చారీ,తిరుపతి రెడ్డి,నర్సి రెడ్డి,శ్రీకాంత్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు

## వార్డు కార్యాలయాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 06, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయాన్ని గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులు పలువురు ఇందిరమ్మ ఇళ్ల విషయం లో జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయం లో అధికారులు పారదర్శకత పాటించాలని, దరఖాస్తు దారులకు న్యాయం చేయాలని కోరారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి6: (నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారి నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కట్కామ్ శ్రీనివాస్ కు 60,000/-, కేతావత్ మంగమ్మ కు 22,500/-,ఎండి బషీర్ కు 60,000/-ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గం ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతగానో సహాయపడుతుందని కొనియాడారు . సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన ముందుకు వెళ్తుందాన్నారు..అనంతరం రోజువారి కార్యచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసారు..ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో ఏ జేమ్స్, అమర్ బాబు, ధరణి, మధు యాదవ్, భరత్, మోతే శీను, సంజీవ్, టైగర్ రాములు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## హరిష్ రావును కలిసిన బిఆర్ఎస్ పార్టీ విప్‌లు సత్యవతి రాథోడ్,కెపి వివేక్





**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి6: (నవభూమి ప్రతినిధి):** ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాజి మంత్రి సత్యవతి రాథోడ్ గార్లు పార్టీ విప్ లుగా నియమితులైన సందర్భంగా హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ, చట్టసభలలో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. ప్రజాసేవకు ఈ పదవి మరింత మార్గదర్శకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం హరిష్ రావు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కు మాజి మంత్రి సత్యవతి రాథోడ్ కి తన శుభాకాంక్షలు తెలియజేస్తు వారికి ఈ అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేయస్సు కోసం బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు

## తక్కెళ్ళపాడులో వివాహిత ఆత్మహత్య

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 7:** మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వివాహిత ఐలూరి శ్రీలత(33)ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది.ఎస్సైవెంకటేష్ తెలిపిన వివరాలు శ్రీలత గత కొన్ని రోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతూ భరించలేక చనిపోవాలని నిర్ణయించుకొని గురువారం ఉదయం తన ఇంట్లో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు